


# మనం




చిత్తూరు । తిరుపతి

ఆదివారం 8 మార్చి 2026

4 పేజీలు


# మహిళా సాధికారతకు విద్యే కీలకం

- విశ్వ విద్యాలయాలు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాలి
- డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హాకు డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్
- శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- తిరుపతి, మార్చి 7:మహిళా సాధికారతకు విద్యే కీలకమని, విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే విధంగా కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.




శనివారం ఉదయం తిరుపతి లోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో 22వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఛాన్సలర్ హోదాలో పాల్గొనగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమా వెన్నం అధ్యక్షత వహించారు. డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా, జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, స్థానిక ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, యూనివర్సిటీ విసి ఉమా వెన్నం, రిజిష్ట్రార్ ఆర్ ఉష, డీన్ లు ప్రొఫెసర్ ఉమ, ప్రొఫెసర్ వాణి, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.స్నాతకోత్సవంలో భాగంగా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టరల్ కోర్సులకు చెందిన మొత్తం 2,591 మంది విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 121 మంది పరిశోధకులకు పిహెచ్ డీ పట్టాలు అందజేశారు. ప్రతిభ కనబరిచిన 99 విద్యార్థినులకు గోల్ మెడల్స్, ఇద్దరికి సిల్వర్ మెడల్స్ తో పాటు పలు బుక్ మరియు నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా జ్ఞానం, పట్టుదల మరియు ఆశయాల విజయోత్సవమని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే దశకు ఇది మార్పుగా సూచించారు. డిగ్రీలు, పతకాలు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారి విజయాల వెనుక కుటుంబ సభ్యులు మరియు గురువుల మద్దతు కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు అడుగుపెడుతున్న ప్రపంచం అవకాశాలతో నిండి ఉన్నప్పటికీ బాధ్యతలు, సవాళ్లు కూడా ఉన్నాయని, ఇక్కడ పొందిన విద్య వారికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. మహిళా సాధికారతకు విద్య అత్యంత కీలకమని గవర్నర్ పేర్కొన్నారు. విద్యావంతులైన మహిళలు కుటుంబాలను బలోపేతం చేయడంతో పాటు సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యం అవసరమని, ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, రోబోటిక్స్, నానో టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు పునరుత్పాదక శక్తి వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్, నైపుణ్యాభివృద్ధి మరియు సాంకేతిక రంగాల్లో కీలక చర్యలు చేపడుతున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక పరిశోధనకు ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణలో విశ్వవిద్యాలయాల పాత్ర కీలకమని, గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి ప్రస్తుతం అత్యంత అవసరమన్నారు. సౌర, గాలి విద్యుత్ వంటి పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉందని తెలిపారు. విశ్వవిద్యాలయాలు పునరుత్పాదక శక్తి, స్థిరమైన వ్యవసాయం మరియు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు ప్రతి నిత్యం నేర్చుకునే అలవాటు కొనసాగించాలని, కొత్త ఆలోచనలను స్వీకరించాలని, పారిశ్రామికత దిశగా ముందుకు సాగాలని సూచించారు. డిగ్రీలు స్వీకరించడం జీవిత ప్రయాణానికి ముగింపు కాదని, కొత్త ప్రారంభమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం మహిళా సాధికారతను పెంపొందిస్తూ దేశ అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, మలేషియా, నేపాల్, థాయిలాండ్ దేశాల విశ్వవిద్యాలయాలతో విద్యా సహకారాన్ని బలోపేతం చేసిందన్నారు. విద్యార్థుల కోసం ఆధునిక హాస్టళ్లు, స్మార్ట్ క్లాస్ రూమ్స్, ప్రయోగశాలలు, క్యాంపస్ అంతటా హై-స్పీడ్ ఇంటర్నెట్ మరియు వై-ఫై సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ హాల్ ద్వారా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా మాట్లాడుతూ మహిళ జీవితంలో విద్య ఎంతో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇంటి వద్ద పిల్లలకు విలువలను నేర్పే తల్లిగా, తరగతి గదుల్లో భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయురాలిగా, సమాజపు అంచనాలను దాటుకుని పెద్ద కలలు కనడానికి ధైర్యం ఉండాలని, ఈ అంశంలో మహిళలు ఇంకా సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని తెలిపారు. ప్రపంచంలో ఇంకా మహిళలపై వివక్ష కొనసాగుతున్నదని, అనేక సందర్భాల్లో మహిళలు పురుషుల కంటే రెండింతలు కష్టపడాల్సి వస్తుందని ఆమె అన్నారు. అయినప్పటికీ ప్రతి మహిళ పుట్టుకతోనే ఆలోచించే, కలలు కనే, సృష్టించే మరియు నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. వైస్-చాన్సలర్ మాట్లాడుతూ, యువతిని నాయకత్వం, ఆవిష్కరణ మరియు సమాజ సేవ వైపు నడిపించే మహిళా విశ్వవిద్యాలయంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందేందుకు కట్టుబడి ఉందన్నారు. పట్టభద్రులు తమ విద్యతో సమాజానికి సేవ చేయాలని, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం దాదాపు 100 పరిశోధన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, అధ్యాపకులు మరియు పరిశోధకులు 1000కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించగా, వాటికి 13,000కు పైగా సైటేషన్లు లభించాయని తెలిపారు. విశ్వవిద్యాలయానికి h-index 50 నమోదైందని వెల్లడించారు. అదేవిధంగా 80 పేటెంట్లు ప్రచురించబడగా, 22 పేటెంట్లు మంజూరయ్యాయి అని చెప్పారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ మరియు డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్తలను వైస్ ఛాన్సలర్, రిజిష్ట్రార్ లు శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు.



## టీటీడీ డిజిటల్ ప్రొక్యూర్ మెంట్ మరియు టెండర్ పోర్టల్ అభివృద్ధిపై అదనపు ఈవో సమీక్ష

తిరుమల, మార్చి 07,మనం న్యూస్:టీటీడీలో వస్తువుల కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ ప్రొక్యూర్ మెంట్ మరియు టెండర్ పోర్టల్ అభివృద్ధిపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి శనివారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు మరియు టెండర్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు పలు ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేడియంట్ ఇన్ఫోనెట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన వెబ్ సైట్ ప్రోటోటైప్, డిజైన్ పై అధికారులతో కలిసి చర్చించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు టెండర్ ప్రక్రియలో పాల్గొనదలిచిన సరఫరాదారులు ముందుగా పోర్టల్ లో ఆన్ లైన్ ద్వారా నమోదు కావాలి.మోదైన సరఫరాదారుల వివరాలు, అర్హతలు మరియు నేపథ్యాన్ని పూర్తిగా పరిశీలించి అర్హత కలిగిన సరఫరాదారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారు.భవిష్యత్ కొనుగోలు ప్రక్రియలకు ఉపయోగపడే విధంగా ధ్రువీకరించిన సరఫరాదారుల విశ్వసనీయ డేటాబేస్ రూపొందించబడుతుంది.ఈ వ్యవస్థ ద్వారా నకిలీ సరఫరాదారులు, మధ్యవర్తులను గుర్తించి తొలగించడం సాధ్యమవుతుంది.



## తిరుమల అశ్విని ఆసుపత్రిని తనిఖీ చేసిన టీటీడీ జేఈవో (విద్య, వైద్య) డా. ఎ. శరత్

తిరుమల, మార్చి 07,మనం న్యూస్:తిరుమలలోని టీటీడీ అశ్విని ఆసుపత్రి మరియు డిస్పెన్సరీలను టీటీడీ జేఈవో (విద్య, వైద్య) డా. ఎ. శరత్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.అశ్విని ఆసుపత్రి, డిస్పెన్సరీలలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను భక్తులకు స్పష్టంగా తెలియజేసేలా తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రక్తదానానికి సంబంధించిన వివరాలను ఓపీ నమోదు రిజిస్టర్ లో కాకుండా ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అశ్విని ఆసుపత్రిలో ఈసీజీ పరీక్షలు చేయించుకునే రోగుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు పీఏసీ–5 ఉచిత డిస్పెన్సరీలో వెంటనే ఒక వైద్యుడిని నియమించాలని ఆదేశించారు.అశ్విని ఆసుపత్రి వద్ద ప్రవేశ ద్వారం లేదా వెనుక భాగంలో భద్రతా సిబ్బంది కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జీఎన్ సీ వద్ద భక్తుల కోసం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

# అంకాళమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం





- చైర్మన్ గా కొండా రాజ్ మోహన్


తిరుపతి,మార్చి 07,మనం న్యూస్:అంకాళమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ గా కొండా రాజ్ మోహన్, సభ్యులుగా మరో ఎనిమిది మంది శనివారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల పాలకమండలిని ప్రభుత్వం ప్రకటించగా శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ప్రమాణస్వీకమహోత్సం జరిగింది. జనసేన నాయకులు కొండా రాజ్ మోహన్ ఛైర్మన్ సభ్యులు ఎన్నుకున్నారు. వీరి చేత ఆలయ ఈఓ మునిశంకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నేతలు, పాలకమండలి సభ్యులు భాగవతుల జయలక్ష్మి, గాయత్రి, రేవతి, దస్తగిరి రెడ్డి, రాజేష్, మాలతి, పుష్పావతి, పవన్ కుమార్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిభావంతో ఆలయ అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి పుణ్యక్షేత్రం ఎన్నో ఆలయాలకు నిలవని ఆయన అన్నారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి టిటిడి ఇతోధిక సాయం అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఇదే రీతిలో దేవాదాయశాఖ పరిధిలోని మరో నాలుగు ఆలయాల అభివృద్ధికి టిటిడి సాయం అందించేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆలయాల పాలకమండల్లలో సామాజిక సమతుల్యతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, మంత్రి నారా లోకేష్ లు ప్రాధాన్యమిచ్చారని ఆయన చెప్పారు. కూటమిలో చిచ్చు పెట్టేందుకు కొన్ని దుష్టశక్తులు చూస్తున్నాయని వారి పాచికలు పారవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు కృష్ణయాదవ్, పులుగోరు మురళీ, బిజి కృష్ణ యాదవ్, పుష్పావతి, జనసేన కార్పోరేటర్లు ఎస్ కే బాబు, సికే రేవతి, క్రికెట్ విజయ్, రాజా రెడ్డి, అజయ్ కుమార్, తాళ్ళపాక పెద్దగంగమ్మ గుడి పాలకమండలి ఛైర్ పర్సన్ వేదవతి రాయల్, సభ్యులు బుజ్జిబాబు, సానె శ్రీనివాస్, కొత్తవీధి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ఛైర్మన్ వినోద్ రాయల్ తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రాపంచిక విషయాల పై అవగాహన కలిగి ఉండాలి

- నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
- ఉన్నత లక్ష్యాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలేసుకోవాలి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- వేము విద్యా సంస్థల వార్షిక వేడుకల్లో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు



చిత్తూరు :ఆధునికయుగంలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ప్రాపంచిక విషయాల పై అవగాహన కలిగి ఉండాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు. అదే సమయంలో నైపుణ్యను కలిగి ఉన్నత లక్ష్యాలతో తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన తెలియజేశారు.చిత్తూరు–తిరుపతి జాతీయ రహదారి మార్గ మధ్యలోని వేము విద్యాసంస్థల 18వ వార్షికోత్సవ వేడుకలకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఆ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అంతకుముందు ఆ విద్యాసంస్థలకు విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు, వేము విద్యాసంస్థల అధినేత డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు విద్యార్థులతో కలిసి సాదర స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో వేము విద్యాసంస్థల 18వ వార్షికోత్సవ వేడుకలకు ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ....ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా బిజినెస్ ప్రాధాన్యతను సంతరించుకుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కావలసిన స్కిల్స్ ను డెవలప్ చేసుకోవాలన్నారు. తాజా పరిణామాల పై అవగాహన కలిగి ఉండాలనీ.., మరీ ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి దారి తీసిన పరిస్థితులు ఏంటి అన్న అంశాలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సామాజిక స్థితిగతుల పై ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ.., అందుకు అనుగుణంగా తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన వేము విద్యాసంస్థల విద్యార్థులకు హితబోధ చేశారు.ఈ వారిక వేడుకల్లో శాప్ ఛైర్మన్ రవి నాయుడు, టిడిపి యువ నేత వినీల్, పారిశ్రామికవేత్త లోకేష్ , వేము విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు







# 50వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం







- " గివ్ టు గైన్ ".. " సేవ ద్వారా సానుకూలత "
- ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మదనపల్లె, మార్చి 7,మనం న్యూస్: మదనపల్లి పట్టణంలో ఉన్నటువంటి మహిళా ప్రముఖులతో డాక్టర్ రాధిక సైకియాట్రిస్ట్ అడ్వకేట్ బాలజ్యోతి గ్రామ జ్యోతి సొసైటీ సుభద్ర మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శక్తి టీం అన్నమయ్య జిల్లా గాయత్రితో చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రెటరీ వ్యాఖ్యానంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముత్తు ఆంగ్ల మాతో పాఠశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి .ఐక్యరాజ్య సమితి 1975 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏటా ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న విషయం విధితమే అయినా కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా మహిళలకు చిన్న చూపు అన్ని రంగాల్లో సక్రమమైన స్థానం సమాన స్థాయి వేతనం లాంటివి లేవని ఈ సందర్భంగా అన్నారు. అన్నమయ్య జిల్లాలో శక్తి టీం ద్వారా యువ కిశోర బాలికలకు మరియు చిన్న పిల్లలకు గుడ్ టచ్ మరియు ఎవరితో ఎలా మెలగాలి అనే అంశాలపై షార్ట్ ఫిలిం చేశామని అందరికీ అందుబాటులో ఉంచామని ఇంటిలో తల్లి తప్ప ఇంకెవరు ముట్టుకున్నా మూడు సంవత్సరాలు తర్వాత బాలికలు ఉపేక్షించే రాదని అన్నారు. డాక్టర్ రాధిక సైకియాట్రిస్ట్ గారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఎక్కువగా ఆత్మహత్య చేసుకోవడం కేవలం కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి సమయం గడపకు పోవడమే అందు కారణమని అలాగే ఈ ఆధునిక యుగంలో ఎక్కువగా ఇంటర్నెట్ మాయలో పడి ఉన్న సంబంధ బాంధవ్యాలను వదులుకొని తాత్కాలికమైన సంతోషాలకు అలవాటు పడి జీవితాలను బలి చేసుకుంటున్నారని అందులో యువతులు అమ్మాయిలు మహిళలు ఎక్కువగా మోసపోతున్నారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ధైర్యంతో ముందడుగు వేయాలని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఉన్న హక్కులను తెలుసుకొని సమాజంలో నిలదీసే విధంగా ఉండాలని అన్నారు. సంస్థ జనరల్ సెక్రెటరీ కవితా రాణి గారు మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువు తల్లే కాబట్టి ఒక స్త్రీ తల్లిగా చెల్లిగా అక్కగా గురువుగా సహచరిగా ఒక మంత్రిగా అన్ని రకాలుగా ఈ సమాజ పురోభివృద్ధికి తన సర్వస్వం అంకితం చేస్తూ జీవిస్తున్న మహిళలకు ఆత్మ రక్షణ కరువైందని తన తల్లి కూడా ఒకప్పుడు అమ్మాయి అని ఎందుకు తెలుసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినుల చే వేపించిన నాటక రూపకం ఆహుతులు ఆకట్టుకుంది మహిళలు చదువుకున్న కూడా బెంగాల్లో ఒక మహిళ డాక్టర్ ఏ విధంగా చనిపోయిందో రూపకం ద్వారా తెలియజేశారు తెలిసి తెలియని వయసులో యువతులు మోసపోయి గర్భం దాల్చితే తోడు నీడ లేక ఒంటరి మహిళగా ఒక బిడ్డను పెంచి ప్రవర్తమానం చేయడానికి జీవించడానికి సమాజంలో ఎదుర్కొనే సమస్యలను కళ్ళకు కట్టినట్లు చూపిన విధానం అందరి కంట కన్నీరు రప్పించేలా చేసింది .

ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎంపీ ఆనందం గారు నేషనల్ హ్యూమన్ రైట్స్ విజిలెన్స్ కమిటీ చైర్మన్ ఆంధ్ర మరియు తెలంగాణ తనకంటి వేణుగోపాల్ రెడ్డి గార్ల తో పాటు సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబులతో కలిసి మహిళా మృతులను సత్కరించడం జరిగింది హ్యూమన్ రైట్స్ కమిషన్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ప్రియాంక ములకలచెరువు ప్రముఖ అడ్వకేట్ ఫరీదా గార్లను మరియు విదేశాల నుంచి ప్రత్యేకతలుగా విచ్చేసినటువంటి రష్యా నుంచి జూలీ సౌత్ ఆఫ్రికా నుంచి ఫ్లోరెన్స్ యూరప్ నుంచి ఫాతీల్ లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జిపిఎస్ బాబు గారు మాట్లాడుతూ మహిళ అన్ని రంగాల్లో ముందు ఉండాలంటే విద్య తో పాటు ఆర్థిక స్వావలంబన ఉన్నప్పుడు మాత్రమే స్త్రీ అన్నిచోట్ల గౌరవింపబడగలరు పూజింపగలదు మరియు సమాన స్థాయిలో సమాన స్థానం అందుకోగలదు కావున ప్రతి యువతి ప్రతి మహిళ ప్రతి బాలిక ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకొని అన్నింటిలో అందరికంటే ముందు ఉండాలని ఒక పురుషుడు చదువుకుంటే అతని మాత్రమే బాగుపడతాడు ఒక స్త్రీ చదువుకుంటే ఒక కుటుంబం పూర్తిగా బాగుపడుతుందని కాబట్టి మహిళా విద్య మహిళ ఆర్థిక స్వావలంబన సమాజ శ్రేయస్సుకు దిక్సూచి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందా వృద్ధాశ్రమ సిబ్బంది ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం మరియు యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు .

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను
# ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోండి





- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు
- డివిఎంసి సభ్యులు ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి గౌరవ వేతనం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు మంజూరుకు ఆమోదం.
- గుడిపాల మండలం, రాయల చెరువు ఎస్టి కాలనీ వారం రోజులు లోపు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు: జిల్లా కలెక్టర్
- ఎస్సీ ,ఎస్టీ, అత్యా నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుంది ఎస్పీ

(చిత్తూరు, మార్చి 7 మనం.న్యూస్): ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సభ్యులు, ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు డి. ప్రసాదరావు పేర్కొన్నారు శనివారంజిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్ సి/ఎస్. టి అత్యాచార నిరోధక చట్టం-1989 అమలుపై జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమీక్షా సమావేశం నకు ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద రావు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడీ గారు, డిఆర్ఓ మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి రెబన్ భాష,ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి పలు సమస్యల పై సుదీర్ఘంగా సమీక్షించారు,డివిఎంసి సభ్యులు పలు సమస్యలు లేవనెత్తారు, గిరిజనులు ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండాలి, గిరిజను కాలనీలలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి, ఎస్సీ ,ఎస్టీ, వర్గాల ప్రజలకు విరివిగా లోన్లు మంజూరు చేయాలి, ఐటీసీ, ఎల్పిజి బాటిలింగ్ ప్లాంట్ ఎస్సీ కులాల వారికి ఎన్ని ట్రక్కులు మంజూరు చేశారు, పలమనేర్ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్ట్ స్కూల్ నందు మౌలిక వసతులు, చిత్తూర్ మున్సిపాలిటీ నందు మాపాక్షి రేషన్ షాప్, హౌసింగ్ మౌలిక వసతుల కల్పన, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత వివిధ పోటీ పరీక్షల కొరకు,గిరిజన పాఠశాలల వసతి సౌకర్యాలపై విన్నపం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు, ఎస్సీ ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులు కొరకు, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కొరకు, అంబేద్కర్ లైబ్రరీని పిసిఆర్ కళాశాలలో ఏర్పాటు, సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలనీవారికి సంబంధించిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలనీ జిల్లా యంత్రాంగానికి సూచించారు, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అందరూ సమగ్ర నివేదికలతో రావాలని సూచించారు. ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపడంతో పాటు,.. అధికారులు చిత్తశుద్ధితో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి, పేదలకు అండగా ఉండాలని తెలిపారు. అధికారులు అంకిత భావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు తెలిపారు.. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరిత గతిన పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా SC/ST లబ్ధిదారులకు గృహాలు మంజూరు పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారి నీ ఆదేశించారు. ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కేసులు ఎన్ని పరిష్కరించారో, ఇరు వర్గాలను ఎన్ని రాజి చేశారు నివేదికలతో వచ్చే సమావేశంలో సమగ్ర నివేదికలతో రావాలని పోలీసు అధికారులను ఆదేశించారు కోడిగుంట హరిజనవాడ గ్రామమునకు స్మశాన వాటిక కొరకు వారం రోజులు లోపల స్మశాన స్థలము పరిష్కరించవలసిందిగా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,1.9.25 తేదీ నుండి5.3.26 వరకు ఎస్సీ ,ఎస్టీ , అట్రాసిటీ కేసులు బాధితులకు సుమారు 62లక్షల రూపాయలు అందజేయవలసిన అవసరమున్నది. నిధుల కొరకు ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం జరిగిందని సమావేశం దృష్టికి కలెక్టర్ తీసుకు వచ్చారుగత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు.డీవీఎంసీ లో ప్రస్తావించే ప్రతి అంశానికి అధికారులు పరిష్కారం చూపాల్సిన భాధ్యత ఉందని, సివిల్ రైట్స్ డే ప్రతి నెలా జరిపి ఎస్సీ/ఎస్టీ సమస్యలకు పరిష్కారం చూపాలను చెప్పారు.డివిఎంసి సభ్యులు ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి గౌరవ వేతనం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు మంజూరుకు ఆమోదం.గుడిపాల మండలం, రాయల చెరువు ఎస్టి కాలనీ వారం రోజులు లోపు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని వివరించారు, జిల్లాలోని అన్ని చౌక దుకాణాలను కచ్చితంగా ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని ఆదేశించారు, కార్డు హోల్డర్స్ ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు పరిశీలించాలని ఆదేశించారు. వివిధ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు పూర్తి చేయడం జరిగిందని సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలు బకాయిలు ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదికల కూడా అందజేయడం జరిగిందని వివరించారు, ఎంపీ గారి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయవలసిందిగా, సమావేశంలో చర్చించారు గత సమావేశంలో బైరెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమునందు పలు సమస్యలను తీసుకుని రావడం జరిగిందని. ప్రస్తుతం అన్ని మౌలిక వసతులు కల్పించిన జిల్లా యంత్రాంగానికి, మరియు జిల్లా కలెకర్ కి, చిత్తూరు పార్లమెంటు సభ్యులకు V.రాజకుమార్ డీవీఎంసీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు, అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు, పలమనేర్, కుప్పం, నగిరి సబ్ డివిజన్లలో గత నెల సెప్టెంబర్ నుంచి 28.2.26 వరకు నిర్వహించిన ఎస్సీ ఎస్టీ కేసులు వారిగా 22 కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసి 20 మందికి బాధితులకు 39,25,000 రూపాయలు, జిల్లా కలెక్టర్ అనుమతితో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా బాధితులకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందనివివరించారు, ఎస్సీ ,ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయుచున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలమనేర్ ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు బి మునీంద్ర నాయక్, వి రాజ్ కుమార్, టి వరలక్ష్మి, జీవి రమణ, సింహం పత్రిక , ఎం శేషాద్రి, కే శంకర్, ఎస్ మునుస్వామి, రఘురాం, ఎస్ రవి, ఏ కుమార్, సారథి, గిరిజన సంక్షేమ అధికారి, మూర్తి, ఇతరులు పాల్గొన్నారు,

## అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి .

చౌడేపల్లి మార్చి 7 మనం న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు శనివారం స్థానిక మండల పరిపాలన భవనంలో ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాల నందు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో గ్రామీణ ప్రాంతాలందు ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు అంతేకాకుండా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రతి అధికారి సమస్యల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఆ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఉపాధి హామీ పనులపై మండల స్థాయిలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు కూలీలు వలసలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం పంచాయతీల వారీగా సమీక్షించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య పూల చంద్రమౌళి ముని వెంకటప్ప మనీ కళ్యాణ్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## పాఠశాల అభివృద్ధికి మహిళల సహకారం అవసరం

తొట్టంబేడు, మార్చి 7, మనం న్యూస్: తొట్టంబేడు మండలంలోని దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాలలో శనివారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న మహిళలను సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఆయా, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు, అంగన్ వాడి కార్యకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాట్లాడిన బాలసుబ్రమణ్యం పాఠశాల ఒక ఉమ్మడి కుటుంబం వంటిదని, విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాధవి, పద్మ, మోహన్ రాణి, జయరత్న, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కల్పన, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే గౌతు శిరీష



శ్రీకాళహస్తి, మార్చి 7, మనం న్యూస్:ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని గౌతు శిరీష పలాస, శ్రీకాకుళం ఎమ్మెల్యే వారు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఎమ్మెల్యే గౌతు శిరీషను ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి అంతరాల దర్శనం కల్పించారు.తదుపరి ఆలయ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను కూడా అందించారు. ఆలయ దర్శనం అనంతరం ఎమ్మెల్యే ఆలయ ప్రాంగణంలోని పలు ప్రాంతాలను సందర్శించి ఆలయవిశిష్టతనుతెలుసుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆలయానికి విచ్చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రోటోకాల్ ఏపీఆర్వో రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంకటహర చతుర్థి సందర్భంగా అంజంజి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి, మార్చి7,మనం న్యూస్:సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ అంజంజి వినాయక స్వామివారికి శనివారం ఆలయవేద పండితులు,SMK శ్రీనివాస్,అర్ధగిరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం హోమం, హారతులు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.భక్తులు తమ కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. అలాగే ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## కాణిపాక ఆలయంలో గణపతి హోమం



పూతలపట్టు కానిపాకం మార్చి 7 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం గణపతి హోమం నిర్వహించారు గణపతి హోమం చేయడం కోసం భక్తులు వచ్చారు అర్చకులు మంత్రాల చదివి భక్తులకు స్వామి యొక్క విశిష్టత గురించి వివరించారు అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు తీసుకుని వినాయక స్వామి దర్శనం కోసం వెళ్లారు

## పాత నేరస్తులు ఉండే ఇల్లు వద్ద కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్!

- "ఆపరేషన్ వజ్రప్రహార్" పూతలపట్టు.సీఐ గోపి!



పూతలపట్టు మార్చి 7 మనం న్యూస్: పాత నేరస్తులు నివసిస్తున్న ఇండ్ల వద్ద కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు శనివారం పూతలపట్టు సీఐ గోపి తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న మాదకద్రవ్యాల నిర్మూలన "ఆపరేషన్ వజ్రప్రహార్ " ప్రోగ్రాం లో భాగంగా పూతలపట్టు మండలం బండపల్లి ముత్తిరేవుల గ్రామ పరిసర ప్రాంతాలలో అనుమానిత ప్రాంతాలు పాత నేరస్తులు ఉండే ఇళ్ల వద్ద కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం తెలియజేశారు తదుపరి ఆయా గ్రామాలలో ఉండే ప్రజలతో మాదకద్రవ్యాల పైన ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ ప్రోగ్రాం నందు 11 మంది పూతలపట్టు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు

## రాజేష్ రెడ్డి భౌతికాయానికి నివాళులు ఘటిస్తున్న గౌహతి సుబ్బారెడ్డి



పూతలపట్టు మార్చి 7 మనం న్యూస్ :పూతలపట్టు మండలం, పోలవరం పంచాయతీ ,చింతమాకుల పల్లి గ్రామానికి చెందినలేట్ శ్రీ సుబ్రహ్మణ్యం రెడ్డిరిటైర్డ్ హెడ్ మాస్టర్ కుమారుడు రాజేష్ రెడ్డి హఠాత్ మరణం చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాము. ఇంకా వచ్చే సుబ్బారెడ్డి బతకడానికి కుటుంబ సభ్యులను ఓదార్చారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ పరిచారు.. లెజెండ్ లీడర్ పూతలపట్టు సుబ్బారెడ్డి అభిమానులుఆమెతో పాటు వెళ్లారు

## పులి రామచంద్రను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి7,మనం న్యూస్: ఇటీవల అరెస్టై, బెయిల్ పై విడుదలైన పులి రామచంద్రను వారి సతీమణి పులి మౌనికను మరియు ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు.పులి రామచంద్ర నివాసానికి వెళ్లిన మధుసూదన్ రెడ్డి పులి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వైయస్సార్ పార్టీ ఎల్లప్పుడూ పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటుందని మీరు ధైర్యంగా ఉండాలని మీకు అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,యుగంధర్ రెడ్డి,ఎల్ఐసి చంద్ర,అప్పిని సుధాకర్, ఉత్తరాజి శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్,బుల్లెట్ జై శ్యామ్ రాయల్, మున్నా రాయల్, రామచంద్రారెడ్డి,కామి వెంకటేశ్వర్లు,శ్రీవారి సురేష్,డాక్టర్ శంకర్,ముని కృష్ణారెడ్డి, లక్ష్మీపతి,వల్లం గోపి,మధు రెడ్డి,పటాన్ ఫరీద్,పసల సురేష్,మని,అట్ల రమేష్అస్లాం, జల్లేషా, ఫజల్, సి ఆర్ టి ప్రసాద్, గుణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళలల దినోత్సవం

- మహిళలను మహారాణులు చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- టిడిపి మండల అధ్యక్షులు మోహన మురళి



వెదురుకుప్పం: మనం న్యూస్ మార్చి 7:కూటమి ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా అన్ని రంగాలలో రాణించాలన్నదే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమని వెదురుకుప్పం తెదేపా మండల అధ్యక్షులు మోహన మురళి స్పష్టం చేశారు.కార్వేటి నగరం సిడిపిఓ శోభారాణి ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండలంలోని వెలుగు కార్యాలయంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాలలో ముందు రావాలంటే ధైర్య సాహసనాలు అవసరమని సూచించారు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా.వి.ఎం.థామస్, శాసనసభ సమావేశాలలో మహిళల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను పెద్దల దృష్టికి తేవడం ఎంతో ఆనందదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నాగమణి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శకుంతల, ఎపిఎం పరుశురాం రెడ్డి,సిసి మాధవరెడ్డి, కార్వేటినగరం ప్రాజెక్టు కోశాధికారి లక్ష్మినరసమ్మ, నాయకురాలు ఉమా,నీరజా, జయసుధ, భాను తో పాటు మండలంలో అంగన్వాడి టిచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు.


## ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులకు క్రీడల్లో బంగారు పతకాలు




తిరుపతి, మార్చి 07,మనం న్యూస్:డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 23వ పురుషులు మరియు మహిళలు, కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో అథ్లెటిక్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి చంద్రశేఖర్, ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో డాక్టర్ రోజా రమణి అధ్యక్షుణలో కాకినాడలో రంగరాయ వైద్య కళాశాలలో పురుష, మహిళ వైద్య విద్యార్థులు, ఆంధ్ర ప్రదేశ్ లోని 30 వైద్య కళాశాలలో వైద్య మరియు దంత వైద్య కళాశాలలో పాల్గొనడం జరిగినది.అందులో ఎస్వీ వైద్య కళాశాల వైద్య విద్యార్థులు ముందంజలో నిలబడి అన్ని విభాగాల క్రీడలలో పతకాలు సాధించారు, ఎన్నడూ లేని విధంగా ఈసారి నాలుగు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడం ఎస్వీ వైద్య కళాశాల గర్వకారణంగా నిలిచిందని ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న వైద్య విద్యార్థులందరికీ సత్కారాల నిర్వహించాలని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రోజా రమణి, ఫిజికల్ డైరెక్టర్ శరవనన్, యూజీ వైద్య విద్యార్థులు తదుతరులు పాల్గొన్నారు.

## ఐడిపిఎస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





కుప్పం మార్చి 7 మనం న్యూస్ఇం :టర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో యూకేజీ గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.వి గ్రూప్స్ అధినేత బి.ఎం దయానిధి, ఐడిపిఎస్ డైరెక్టర్ బి. లోహిత కృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.వి గ్రూప్స్ అధినేత బి.యం దయానిధి మాట్లాడుతూ... చిన్నారుల విద్యాభ్యాసంలో ప్రారంభ దశ ఎంతో ముఖ్యమని, ఈ దశలో పొందిన విలువలు వారి భవిష్యత్ విద్యా ప్రయాణానికి బలమైన పునాది అవుతాయని అన్నారు. పిల్లల ప్రతిభను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ముగింపులో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ క్యాప్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేశారు. ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఐడిపిఎస్ టీచర్స్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధి

పుత్తూరు మార్చి 7 మనం న్యూస్ :ప్రపంచవ్యాప్తంగా మహిళలు సాధించిన విజయాలను గుర్తించుకునే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని జస్టిస్ కే. రమ్యసాయి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శనివారం కళాశాల మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పుత్తూరు అడిషనల్ సివిల్ జడ్జి జస్టిస్ కే.రమ్యసాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తన ప్రసంగంలో న్యాయమూర్తి జస్టిస్ కే.రమ్యసాయి మాట్లాడుతూ ఒక మహిళ చదివితే ఆమె కుటుంబంతోపాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్య, వైద్యం, శాస్త్ర సాంకేతిక రంగాలు, రాజకీయాలు, క్రీడలు సాహిత్యం, వినోదరంగం లాంటి అన్ని రంగాలలో స్త్రీలు స్త్రీలు విశేషంగా రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మెమెంటోలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు.. విద్య ఉద్యోగ నాయకత్వ రంగాలలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు ఇవ్వాలని ఇతర వక్తలు తెలియజేశారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాలలో 10 మంది ఉత్తమ విద్యార్థుల మాతృమూర్తులకు కళాశాల ఎకనామిక్స్ విభాగం అధ్యక్షులు టి.నరసింహులు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుత్తూరు అడిషనల్ సివిల్ జడ్జి జస్టిస్ కె. రమ్యసాయిని కళాశాల ప్రిన్సిపాల్ శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు..

## కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




కుప్పం, మార్చి 7 మనం న్యూస్: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్చి 7న ఉదయం 10 గంటలకు సర్ సి.వి. రామన్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగింది. ఈ వేడుకలను కళాశాల వుమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునిల్ రాజ్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. అలాగే శ్రీమతి దీపిక వెంకటేష్, డైరెక్టర్ – సస్టైనబిలిటీ అండ్ గవర్నమెంట్ అడ్వకసీ , 1ఎం 1బి యూఎన్ అక్రెడిటెడ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. వారు తమ ప్రసంగాలలో మహిళల సాధికారత, విద్య ప్రాధాన్యత, సమాజంలో మహిళల పాత్ర గురించి వివరించారు. విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని వుమెన్ ఎంపవర్ మెంట్ సెల్ హెడ్ శ్రీమతి వి. సత్యవాణి, అసోసియేట్ ప్రొఫెసర్ (ఈసీఈ విభాగం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మహిళల అభివృద్ధి, సమానత్వం మరియు విద్యార్థినుల ప్రగతికి వుమెన్ ఎంపవర్ మెంట్ సెల్ చేస్తున్న కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. బాస్కరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల సాధికారతకు సంబంధించిన వివిధ ప్రసంగాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం మహిళల సమానత్వం, గౌరవం మరియు సాధికారతను ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్ రహేనా బేగం



శ్రీకాళహస్తి, మార్చి 7, మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని రహీన బేగం శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి BK వెంకటేశులు ఆధ్వర్యంలో రహేనా బేగంకు అంతరాల దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్వో రవి, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.


## గ్యాస్ ధర పెంపుదల ఉపసంహరించుకోవాలి

- సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్




మదనపల్లి మార్చి 7 మనం న్యూస్: వంట గ్యాస్ సిలిండర్ కు రూ.60లు, వాణిజ్య సిలిండర్ కు రూ.115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిపియం అన్నమయ్య జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని, పెంచిన ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంపు నిర్ణయం పై శనివారం శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారిందని అన్నారు. యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని, ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు గోరు చుట్టు పై రోకటి పోటు లాంటిదని అన్నారు. ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులపై వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర భారం కలిగిస్తుందని, అసంఘటిత కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమాకురుస్తున్న టిడిపి, జనసేన లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని కోరారు. గ్యాస్ భారాన్ని ఉపసంహరించాలని జిల్లా వ్యాప్తంగా నిరసన తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకం



శ్రీకాళహస్తి,మార్చి 7,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ ఆవరణంలో గల శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీశనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకం, హారతులు, నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించడమైనది. తదుపరి పలు రకాల పుష్పాలతో అత్యంత సుంద ర ంగాఅ ల ంక రించ డ మైన ది. శ నీశ్ వ్వరుడు న్యాయానికి ప్రతీకగా భావించబడే దైవం. మనుషుల కర్మల ప్రకారం ఫలితాలను ప్రసాదించే దేవుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. శని ప్రభావం నుంచి ఉపశమనం పొందాలని, జీవితంలో ఉన్న ఇబ్బందులు తొలగాలని భక్తులు విశ్వసించి శనీశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. ముఖ్యంగా శనివారాలు, త్రయోదశి రోజుల్లో శనీశ్వరునికి తైలాభిషేకం చేయడం ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుందని భక్తుల నమ్మకం.స్వామివారికి నువ్వుల నూనెతో అభిషేకం చేసి, దీపాలు వెలిగించి తమ కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.సదరు కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పుర ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు.

## వినాయకస్వామికి వెండితొండము హస్తములు, విరాళం ఇచ్చిన దాత కిషోర్ కుమార్



పూతలపట్టు కానిపాకం మార్చి 7 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి కివెండితొండము,హస్తము, బెంగళూరుకు చెందిన దాత కిషోర్ కుమార్ శనివారం ఆలయ అధికారులకు అందజేశారు. సుమారు బరువు 2 కిలోల 700 గ్రాములు, సుమారు విలువ 3,50,000 రూపాయలు విలువ ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేశారు వారి కుటుంబ సభ్యులు, బెంగళూరు వాస్తవ్యులు, వీరికిస్వామి వారి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి సాదర వీడ్కోలు



రేణిగుంట, మార్చి 7,మనం న్యూస్ : తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని నేటి శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సాదర వీడ్కోలు పలికారు.. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి గవర్నర్ కు సాదర వీడ్కోలు పలికిన వారిలో వున్నారు....


## పంటల సమగ్ర సస్యరక్షణతోనే అధిక పంట దిగుబడులు

- శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణారావు.



రామచంద్రాపురం: రైతులు పంట సాగు సమయంలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటిస్తే అధిక పంట దిగుబడులను సాధించవచ్చని ఆచార్య ఎన్. జి. రంగా విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్, జిల్లా ఏరువాక కేంద్రం, సైంటిస్ట్, కోఆర్డినేటర్, డా. రామకృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని కుప్పం బాదూరు స్వర్ణ గ్రామ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి మమత అధ్యక్షతన వాల్యూ చైన్ క్లస్టర్ వేరుశనగ పంటలపై శిక్షణ ముగింపు, పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ, నువ్వుల పంటలలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను తప్పకుండా పాటిస్తే ఎటువంటి మందులు వినియోగం లేకుండా మంచి ఫలితాలు పొందుతామని చెప్పారు. పంటలలో రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా "జీవన ఎరువులు" మరియు "పచ్చి రొట్టె పంటలు" సాగు చేసుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు.. వేరుశనగ నువ్వులు పంటలలో రసం పీల్చే పురుగులు, మరియు ఆకు ముడత లద్దె పురుగులు నివారణకు గాను లింగాకర్షణ బుట్టలు ఎకరానికి పది చెప్పున పెట్టుకోవాలని రైతులకు సూచించి... వాటి వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారిణి బి మమత వేరుశనగ పంటలపై ఆశించే పురుగులు మరియు తెగుళ్ల లక్షణాలు మరియు నివారణ చర్యలు గురించి రైతులకు వివరంగా తెలియజేశారు. అనంతరం వేరుశనగ పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పురుగులు, తెగుళ్లు గుర్తించడం చూపించి వాటి లక్షణాలు మరియు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ యమునా, రైతు సాధికార సంస్థ సిబ్బంది, రైతులు తిరుమలరెడ్డి, శేఖర్ నాయుడు. రాగమ్మ, లాలెమ్మ పాల్గొన్నారు.

## శివయ్య గంగమ్మలను దర్శించుకున్న జిల్లా జడ్జి అరుణ సారిక



చౌడేపల్లి మార్చి 7 మనం న్యూస్:చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక చౌడేపల్లి మండలంలోని పలు దేవాలయాలను సందర్శించారు తొలుత స్థానిక శివాలయం అదేవిధంగా శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాలను సందర్శించారు శివాలయంలో అర్చకులు బోయకొండలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరములు న్యాయమూర్తిని సాదరంగా ఆహ్వానించి స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు ఆయా ఆలయాలలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు

# ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా "మెగా కార్డన్ డే"



కుప్పం మార్చి 7 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీస్ సబ్ డివిజన్లుడి జి పిహరీష్ కుమార్ గుప్తా, ఐ పి ఎస్, గారి ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐ పి ఎస్ ఐ జి పిగారి పర్యవేక్షణలో, చిత్తూరు జిల్లా ఎస్పితుషార్ డూడి గారిఆధ్వర్యములో.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేకకార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాలలోని పోలీసు సబ్ డివిజన్లలో 07 మార్చి 2026 శనివారం రోజుమెగా కార్డన్ & సెర్చ్ఆపరేషన్విస్తృతంగానిర్వహించబడింది.రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియుసంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలుచేపట్టబడ్డాయి.ఈ మెగా కార్డ్ అండ్ సర్చ్ ఆపరేషన్ సంబంధిత సబ్ డివిజన్లలోడిఎస్పీ అడిషనల్ ఎస్పీ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసుఅధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్లు కలిసి గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగంజరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు,విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, చిన్న లాడ్జీలు, ఖాళీ భవనాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో మరియుపాత గంజాయి మరియు నార్కోటిక్ కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలనుపోలీసులు సోదాలు నిర్వహించారు.ఈ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్లో భాగంగా మొత్తం 20 మంది పోలీసుఅధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలుమరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.ఈ ఆపరేషన్లో భాగంగామొత్తం 67 మంది వ్యక్తులను తనిఖీ చేశారు32 వాహనాలను తనిఖీ చేశారుసరైన పత్రాలు లేని 0వాహనాలను గుర్తించారునేరాలకు సంబంధం ఉన్న 0 వాహనాలను స్వాధీనం (సీజ్) చేశారుమొత్తం 0 (2+3+4 వీలర్ వాహనాలను సీజ్ చేశారుపాత కేసుల్లో పరారీ లో ఉన్న 0 మందిముద్దాయిలనుపట్టుకున్నారుమొత్తం 0 కేసులు నమోదు చేశారుఅక్రమంగా కలిగి ఉన్న 0 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లోపిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలనిసూచించారు.ఈ సందర్భంగా పోలీసుఅధికారులుప్రజలకు మాదకద్రవ్యాలవినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైనదుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతరమాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజల తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతరమాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈ గల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తిచేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగాఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బందిమరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ప్రతిజ్ఞ"నిర్వహించిమాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగాఅధికారులు పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగాఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరంకొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహితసమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులకు కౌన్సిలింగ్

- నిర్వహిస్తున్న చిత్తూరు జిల్లా పోలీసుల.
- నేరాలకు పూర్తిగా దూరంగా ఉండాలని స్పష్టం చేసిన జిల్లా పోలీసులు





(చిత్తూరు, మార్చ్ 7మనం న్యూస్):–చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో జిల్లాలో నేర నియంత్రణను మరింత బలోపేతం చేయడంతో పాటు శాంతిభద్రతలను కాపాడే దిశగా జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది.ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులు, చెడు నడత కలిగిన వారిని పోలీస్ స్టేషన్లకు పిలిపించి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవిస్తూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేరప్రవర్తనకు పూర్తిగా స్వస్తి పలకాలని స్పష్టం చేశారు. చిన్న చిన్న కారణాలతో గొడవలు, దాడులు, బెదిరింపులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా, గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు.అలాగే గతంలో నేరాలకు పాల్పడిన వారు తమ ప్రవర్తనలో మార్పు తీసుకుని మంచి పౌరులుగా మారాలని, సమాజంలో మంచి పేరు సంపాదించాలని హితవు పలికారు.భవిష్యత్తులో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని హెచ్చరిం చారు.జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, ప్రజల భద్రతను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ చిత్తూరు జిల్లా పోలీసులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, నియంత్రణ చర్యలను నిరంతరం కొనసాగిస్తారని తెలిపారు.

# మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధి




ప్రపంచవ్యాప్తంగా మహిళలు సాధించిన విజయాలను గుర్తించుకునే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని జస్టిస్ కే. రమ్యసాయి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శనివారం కళాశాల మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పుత్తూరు అడిషనల్ సివిల్ జడ్జి జస్టిస్ కే.రమ్యసాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తన ప్రసంగంలో న్యాయమూర్తి జస్టిస్ కే.రమ్యసాయి మాట్లాడుతూ ఒక మహిళ చదివితే ఆమె కుటుంబంతోపాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్య, వైద్యం, శాస్త్ర సాంకేతిక రంగాలు, రాజకీయాలు, క్రీడలు సాహిత్యం, వినోదరంగం లాంటి అన్ని రంగాలలో స్త్రీలు స్త్రీలు విశేషంగా రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మెమెంటోలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు.. విద్య ఉద్యోగ నాయకత్వ రంగాలలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు ఇవ్వాలని ఇతర వక్తలు తెలియజేశారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాలలో 10 మంది ఉత్తమ విద్యార్థుల మాతృమూర్తులకు కళాశాల ఎకనామిక్స్ విభాగం అధ్యక్షులు టి.నరసింహులు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుత్తూరు అడిషనల్ సివిల్ జడ్జి జస్టిస్ కె. రమ్యసాయిని కళాశాల ప్రిన్సిపాల్ శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించారు..కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కే. శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ పి. సుజన, టి. నరసింహులు, డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, డాక్టర్ పి. హరిబాబు, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ పి. వెంకటేశన్, డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ,డాక్టర్ పి. గాయత్రి, తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు...

# ఘనంగా చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు






తిరుపతి,మార్చి 07,మనం న్యూస్:రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులకు, తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు అహర్నిశలు సేవలు అందిస్తూ, కష్టం అని వచ్చిన ప్రతి ఒకరికి అండగా ఉంటూ, ఉద్యోగుల సమస్యల పై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు గ్రహీత, సినీ నటుడు చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషుల నడుమ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీర్ల కిరణ్ మాట్లాడుతూ ఈ పుట్టినరోజు నాడు తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆలయంలో చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ను పూజ కార్యక్రమాలతో ప్రారంభించడం జరిగిందని, ఈ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా శనివారం రోజున ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే బిక్షాటన చేసే వారికి ఉచితంగా చెప్పులు ఇవ్వడం జరిగిందని, ఇక మీదట చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు, ఉద్యోగులకు, పేదలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చీర్ల కిరణ్ జన్మదిన సందర్భంగా వందలాది మంది టీటీడీ ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

# జి.శంకర్ కు ఇన్చార్జి ఇస్తే తంబళ్లపల్లెలో వర్గపోరుకు ఆజ్యం పోసినట్లే!

- ఆయనకు తప్ప ఏ నాయకుడికి ఇచ్చినా కలిసి మెలసి పనిచేస్తాం.
- అమరావతిలో అధిష్టానం ముందు క్రియాశీలక నాయకుల శపథం!



తంబళ్లపల్లి,మార్చి 07,మనం న్యూస్": తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ కు అప్పగిస్తే నియోజకవర్గం లో వర్గ పోరు తో తెలుగుదేశం పార్టీ ముక్కలవడం ఖాయమని శనివారం తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6 మండలాల క్రియాశీలక నాయకులు అధిష్టానం ముందు ఘాటుగా తమ గళం వినిపించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాల నుండి సుమారు 250 మంది క్రియాశీలక టిడిపి నాయకులు, అమరావతిలో మంత్రి అచ్చం నాయుడు, రాష్ట్ర టీడీపీ జాతీయ కార్యాలయం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు తో విడివిడిగా చర్చలు జరిపారు. సాక్షాత్తు నేటి ముఖ్యమంత్రి మీద నాడు అంగళ్లు లో రాళ్ల దాడి జరిగినప్పుడు జి.శంకర్ ఎక్కడున్నాడని ఆ రోజు టీడీపీ నాయకులు, కార్యకర్తలే మా నాయకునికి అండగా నిలబడి వైకాపా దాడులను అడ్డుకున్నామన్నారు. అనంతరం వైకాపా నాయకులు మాపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు, దాడులు చేసిన మమ్ములను ఎవరు పట్టించుకోలేదని, జి .శంకర్ యాదవ్ బాధితులు వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని చెప్పారు. గత ఎన్నికల్లో పార్టీ టికెట్ అధిష్టానం నిరాకరించి నూతన వ్యక్తి జయచంద్రరెడ్డికి టికెట్ ఇస్తే వెనక ముందు చూడకుండా అధిష్టానం ఆదేశాలే శిరోధార్యంగా పనిచేసి గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి 48 వేల పై చిలుక మెజారిటీని పదివేలకు కుదించాం అని తెలిపారు. ఆ ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థిని ఓడించడానికి జి.శంకర్ మరియు ఆయన కొంతమంది అనుచరులు శాయ శక్తుల కృషి చేసేరని లేదంటే టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డి గెలిచేవాడన్నారు. అలా పార్టీకి వెన్నుపోటు పొడిచిన జి.శంకర్ లాంటి వ్యక్తికి ఇన్చార్జి బాధ్యతలు ఇస్తే పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేసిన మమ్ములను అవమానించినట్లు కాదా అని ప్రశ్నించారు. నేడు కూడా అధిష్టానం ఆదేశాలే మాకు శిరోధార్యం జి.శంకర్ ను కాదని ఇంచార్జ్ బాధ్యతలు చివరికి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే ఓ కార్యకర్తకు ఇచ్చిన అందరిని కలుపుకొని పార్టీ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేస్తామని అధినాయకులు ముందు ఆవేశంగా శపథం చేశారు.



## మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం

శ్రీకాళహస్తి, మార్చి7,మనం న్యూస్: మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం సాధ్యమవుతుందని టూ టౌన్ ఎస్ఐ జ్యోతి అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులనుద్దేశించి జ్యోతి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు అగ్రస్థానంలోకి రావాలని ఆకాంక్షించారు. అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్టాలు, హక్కులపై అవగాహన కలిగిన మహిళలు చైతన్యవంతులవుతారని పేర్కొన్నారు. తద్వారా సాధికారత సాకారమవుతుందని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరసింహా రావు, ఎస్ఎఫ్ఐ నేతలు చుట్టు గురవయ్య, తులసి, నాగ, సుకుమార్, ఐద్వానేతలు రాధమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలకు రాజీ మార్గమే పరిష్కారం – జాతీయ లోక్ అదాలత్కు రావాలని జడ్జి శ్రీనివాస్ నాయక్ పిలుపు



శ్రీకాళహస్తి, మార్చి 7,మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్లో కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అవుతుందని, దానికి అప్పీల్ చేసే అవకాశం ఉండదని పేర్కొన్నారు.ఈ లోక్ అదాలత్లో వివిధ రకాల సివిల్ కేసులతో పాటు రాజీకి లోబడే క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే కోర్టులో పెండింగ్లో లేని ప్రీ–లిటిగేషన్ కేసులను కూడా రాజీ ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ముఖ్యంగా పోలీసులు, న్యాయవాదులు కలిసి ఎక్కువ సంఖ్యలో కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, అలాగే శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు..అండగా ఉంటా... క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్

- సమస్యలు... పరిష్కారాలు.... కూటమి పై ప్రజలు ప్రహర్షాలు...!



చిన్నగొట్టిగల్లు మార్చి7 మనం న్యూస్: ప్రజలు తమకున్న సమస్యలతో ఆందోళన చెందవద్దని ,వాటిని పరిష్కరించడానికి అండగా ఉంటానని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ అన్నారు. శనివారం క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీఓ వెంకటేశులు, పంచాయతీ కార్యదర్శి రోజారాణిలు, స్థానిక కూటమి నాయకుల సమన్వయంతో గాండ్లపల్లిలో ఉన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో కూటమి ప్రభుత్వం పని తీరు పై ప్రజలు హర్షాతి హర్షాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో తాగునీటి బోర్ కు మరమ్మత్తులు చేయించారు. గాండ్లపల్లి కి స్మశాన స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరారు. ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. దిగవూరు పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ కుమార్, కార్యకర్త మునికుమార్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి తామెప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.ప్రతి సమస్యను ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ట్రాక్టర్ల ద్వారా తాగునీటిని గ్రామ ప్రజలకు అందించడంతో కిషోర్ కుమార్, మునికుమార్ ల కృషికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు వెంకటనాగులు,వడుగూరి వెంకటనాగులు,జగ్గయ్య, వెంకటరమణ,విశ్వనాధ్,సుబ్బయ్య స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి- డాక్టర్ లీనా కుమారి

- ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం- కోర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత
- యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను మానుకోవాలి - కోర్ ప్రతినిధి తులసి



చిన్నగొట్టిగల్లు మార్చి7మనం న్యూస్: ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎర్రావారి పాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లీనా కుమారి కోరారు. శనివారం డాక్టర్ లీనా కుమారి కోర్ సంస్థ ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో ఎర్రావారి పాలెం సంత ప్రజలకు మీకు తెలుసా? కార్యక్రమంతో వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లీనాకుమారి మాట్లాడుతూ ఎయిడ్స్, గనేరియా, సిఫిలిస్ వంటి సుఖ వ్యాధులు పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కోర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంలో కోర్ సంస్థ ఎనలేని సేవలను అందిస్తున్నదని అన్నారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ పొగాకు,సారాయి,గంజా, మద్యం వంటి మత్తు పదార్థాలు వాడడం వల్ల ఆరోగ్యానికి హానికరం అన్నారు. యువత మాదక ద్రవ్యాలను వాడడం మానుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించినప్పుడే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అన్నారు. రానున్న వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హసీనా విజయలక్ష్మి చిట్టెమ్మ, ఆశా కార్యకర్తలు రెడ్డమ్మ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

మనం

Follow : @Manamnews



## మీ రాకతో.. మాకు జరిగిన మేలులు మరువలేము... గాండ్లపల్లి వాసులు

▪ కూటమి నాయకుల పని తీరుపై హర్షం



చిన్నగొట్టిగల్లు మార్చి 7 మనం న్యూస్: తాగునీటి సమస్యలను పరిష్కరించినందుకు మీ మేలులు మరువలేమని కూటమి నాయకుల పనితీరుపై గాండ్లపల్లి గ్రామస్తులు హర్షాతి హర్షాలను వ్యక్తం చేశారు. దిగవూరు పంచాయతీ గాండ్లపల్లి లో గత వారం పది రోజులుగా తీవ్రమైన తాగునీటి సమస్యలు తలెత్తాయి. ఎవరిని అడగాలో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఆ గ్రామస్తులను కలచివేసింది. తమ సమస్యలకు పరిష్కారం కోసం ఏకంగా మహిళలే ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన గళం వినిపించారు. సమస్యను గుర్తించిన క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ ఒకవైపు డిప్యూటీ ఎంపీడీఓ వెంకటేశులు, కార్యదర్శి రోజా రాణి లతో పాటు సంబందించిన అధికారులను అప్రమత్తం చేస్తూనే మరోవైపు స్థానిక కూటమి నాయకుల సహకారంతో తాగునీటి బోరుకు మరమ్మతులతో శాశ్వత పరిష్కారం చూపారు. గాండ్లపల్లి గ్రామస్తులు వెంకట రమణ విశ్వనాథ్ సుబ్బయ్య జగ్గయ్య వెంకట నాగులు సంయుక్తంగా మాట్లాడుతూ క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మా గ్రామానికి అప్పటికప్పుడే అధికారులను వెంటబెట్టుకొని రావడంతోనే మాకున్న తాగునీటి సమస్య పరిష్కరించబడిందని, గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ కుమార్ మునికుమార్ లు అందించిన సహకారం పై అభినందనల ప్రశంసలు కురిపించారు.

## మద్యం మత్తులో భార్యాబిడ్డలను హింసిస్తున్న భర్త



గుడిపాల మార్చి 7 మనం న్యూస్ గుడిపాల మండలంలోని, నారగల్లు పంచాయతీ కొత్తకోట హెచ్ డబ్ల్యు లో పయని అను అతను మద్యం మత్తులో తరచుగా తన భార్యను మరియు పిల్లలను తిడుతూ కొడుతుంటాడని, అదేవిధంగా నిన్నటి దినం రాత్రి సుమారుగా 8.00 గంటలకు తన కూతురు సుస్మితతో 10 వ తరగతి అదే కాలనీ కి చెందిన సరస మనవరాలు అక్షయ వయస్సు 11 సంవత్సరాలు, 6 వ తరగతి కలిసి చదువుకుంటుండగా, ఇతను మద్యం మత్తులో తన కూతురును తిడుతూ, తన కూతురును చంపేస్తానని అరుస్తూ మచ్చుకత్తి ( కొంకి కత్తి) తో విసరగా, తన కూతురు తో పాటు చదువుతున్న అక్షయ కు ఎడమ కాలుకు తగలగా బలమైన రక్తగాయం తగిలి చిత్తూరు లోని అమ్మా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నదని, దీనిపై అక్షయ అమ్మమ్మ సరస ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి శనివారం రోజు పయని నీ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడమైనది

## ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా మెగా కార్డన్ & సెర్చ్



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 7:వెదురుకుప్పం మండలం పోలీస్ స్టేషన్డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు మరియు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ "వజ్రప్రహార్" కార్యక్రమంలో భాగంగా, శనివారం వెదురుకుప్పం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని యానమలమండ గ్రామంలో మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని వెదురుకుప్పం సబ్ ఇన్స్పెక్టర్ జి.నవీన్ బాబు, ఆధ్వర్యంలో మొత్తం 6 మంది పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గ్రామంలో ఉన్న వాహనాలను తనిఖీ చేసి వాటి రికార్డులను పరిశీలించారు. అలాగే గ్రామ పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా అక్రమంగా గంజాయి సాగు, నాటు సారా తయారీ లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే విషయాన్ని గుర్తించడానికి డ్రోన్ సాయంతో గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో గ్రామంలో ఎటువంటి అక్రమ వస్తువులు లేదా నిషేధిత పదార్థాలు లభించలేదు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు మరియు అక్రమ మద్యం తయారీ వల్ల కలిగే చట్టపరమైన, ఆరోగ్య మరియు సామాజిక సమస్యల గురించి అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎక్కడైనా గంజాయి లేదా అక్రమ మద్యం తయారీ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాజాన్ని డ్రగ్స్ మరియు అక్రమ మద్యం రహితంగా మార్చడంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసు అధికారులు తెలిపారు. ఆపరేషన్ వజ్రప్రహార్ కింద ఇటువంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## మహిళలందరికీ ఆహ్వానం - మీ జగన్నాథం



తిరుపతి మార్చి 7 మనం న్యూస్ : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మహిళలందరికీ ఆహ్వానం పలుకుతున్నానని టిడిపి బీసీ నాయకులు శ్రీవారి భక్తులు పార్క్ అసోసియేషన్ సభ్యులు జగన్నాథం ఆ ప్రకటనలో తెలిపారు . ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లో జరుగు కార్యక్రమంలో మహిళలకు పసుపు కుంకుమ బొందారం చేరా జాకెట్టు అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు .

## 11న కాకినాడలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేదాం

▪ ఉగ్గుముడి గురునాధం (రాష్ట్ర sc సెల్ ప్రధాన కార్యదర్శి )



శ్రీకాళహస్తి, మార్చి7,మనం న్యూస్: మార్చి11న కాకినాడ సూర్య కళా మందిర్ లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు టిజేఆర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం పేర్కొన్నారు. ఈ సమావేశం టీజేఆర్ సుధాకర్ బాబు అధ్యక్షతన ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం జిల్లా, రాష్ట్ర కమిటీ లో ఉన్న వారందరు 11 కాకినాడలో రాష్ట్ర sc సెల్ అధ్యక్షుడు టి జె సుధాకర్ బాబు అద్వర్యంలో జరిగే విశ్రుత సమావేశానికి హాజరు కావాలని ఉగ్గుముడి గురునాధం పిలుపునిచ్చారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు



శ్రీకాళహస్తి, మార్చి7, మనం న్యూస్:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సహాయకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్లు సుధీర్, రంజిత నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బందికి రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్–1 సూపర్వైజర్లు హరిత, ప్రియాంక కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడీ సిబ్బందికి సమతుల్య ఆహారం, వ్యాయామం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాదిగా ఉంటుందని, అందువల్ల అశ్రద్ధ చేయకుండా తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఈ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆసియా బేగం, సూపర్వైజర్లు మల్లీశ్వరి, మంజుల, ఆదిలక్ష్మి, ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అంగన్వాడీ సిబ్బంది, సహాయకులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తును చిదిమేసే బాల్య వివాహాలను అడ్డుకుందాం



శాంతిపురం మండలం మార్చి 7 మనం న్యూస్:బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రాళ్ళబూదుగూరు జడ్పీ హైస్కూల్ మరియు మండలం లోని పలు పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు, గ్రామస్తులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వక్తలు మాట్లాడుతూబాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు శారీరక, మానసిక అనారోగ్యానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఇటువంటి దురాచారాలను అరికట్టే బాధ్యత ప్రభుత్వం, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులందరిపై ఉందన్నారు. చదువుకునే వయసులో పిల్లలు కేవలం లక్ష్యంపైనే దృష్టి పెట్టాలని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకూడదని తెలిపారు.పదో తరగతి తర్వాత చదవలేని పరిస్థితుల్లో ఉన్న బాలికలు మహిళా ప్రాంగణం, జన శిక్షణా సంస్థల ద్వారా వృత్తి విద్యలు నేర్చుకోవాలే తప్ప, 18 ఏళ్లు నిండకుండా పెళ్లి ఆలోచన చేయకూడదని సూచించారు. బాల్య వివాహాలు లేదా పిల్లల సమస్యలపై సమాచారం ఉంటే వెంటనే 1098 హెల్ప్ లైన్ నంబర్కు ఫోన్ చేయాలని కోరారు. ప్రభుత్వ కాలేజీలు పాఠశాలల్లో బాల్య వివాహాల అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వచించి పలువురు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జయరాజు,కుమార్, వాజిద్, గోపినాథ్ , స్కూల్ కమిటీ చైర్మన్ ప్రకాష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ కార్యకర్త వాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో హోమాలు ఫార్వేట్ ఉత్సవం.



పీలేరు మార్చి 7 మనం న్యూస్: శ్రీలక్ష్మినరసింహస్వామిదేవాలయం దేవళంపేట బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం పార్వేటి ఉత్సవం, హోమాలు ప్రత్యేక అభిషేకాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రంవంకాయల పాటి కమ్మ సంఘం ఉబయదారులతో హోమాలు పూజల అనంతరం స్వామివారినిఅశ్వవాహనంలో మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.,ఆదివారం చివరి రోజు చక్రస్నానం తిరుమంజనం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులుఅనంత కుమారస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ధనంజయనాయుడు.యర్రయ్య, కమలానాథ్, ధరణి,నారాయణస్వామి నాయుడు రాజేష్,మురళి, లీలా, పృధ్వి మునితేజ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## శివ గణేష్ విగ్రహం ప్రతిష్ఠ: హాజరైన ఎమ్మెల్యే



సోమల మార్చి07 మనం న్యూస్: సోమల మండలం కలమందల వారి పల్లెలో శివ గణేష్ విగ్రహ ప్రతిష్ట జరిగింది. మూడు రోజులపాటు ఆలయంలో హోమ పూజలు నిర్వహించారు. మూలవిరాట్టులను గ్రామోత్సవంలో ఊరేగించారు. అనేక పూజల అనంతరం అర్చకులు విగ్రహ ప్రతిష్ట చేసి అభిషేక పూజలు చేశారు. మహా మంగళహారతి సమర్పించి పూజలకు హాజరైన భక్తులకు దైవదర్శనం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు మంగళహారలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో వైసిపి నాయకులు హాజరయ్యారు. పూజలలో సర్పంచ్ కోదండ రాజు బాబు రెడ్డి మనోహర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు



పూతలపట్టు కాణిపాకం మార్చి 7 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు ఐఏఎస్ స్వామివారిని దర్శించుకున్నారువీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



కార్వేటి నగరం. మార్చి 7. మనం న్యూస్. కార్వేటి నగరం మండలం కత్తెరపల్లె పాఠశాలలో బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమంమహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్" కార్యక్రమంలో భాగంగా నవంబర్ 28, 2025 నుండి మార్చి 8, 2026 వరకు 100 రోజుల జాతీయ అవగాహన కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు (07-03-2026) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లెలో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం మరియు వివిధ పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యాసాధన, వక్తృత్వం మరియు సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన పదవ తరగతి విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. చెంగల్ రాజు మాట్లాడుతూ బాలికలు ప్రస్తుతం అన్ని రంగాలలో బాలురుతో సమానంగా పోటీపడుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని అన్నారు. విద్యార్థినులు చదువుకునే వయస్సులో మంచి విద్యను అభ్యసించి తమ నైపుణ్యాలు, ఆసక్తులకు అనుగుణంగా రంగాలను ఎంపిక చేసుకుని ఆర్థికంగా స్వయం స్వావలంబన సాధించాలని సూచించారు.అలాగే చట్టపరంగా నిర్ణయించిన వివాహ వయస్సు వచ్చే వరకు వివాహం చేసుకోకూడదని, ఎవరైనా వివాహం కోసం బలవంతం చేస్తే ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు లేదా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులకు సూచించారు.కార్యక్రమం సందర్భంగా విద్యార్థి–విద్యార్థినులతో బాల్య వివాహ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్ సబ్దార్, రవి, అంగన్వాడీ కార్యకర్త సుగుణ పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థినులు శశిర, జ్ఞానప్రియ, శ్రీజ, పావని వివిధ పోటీలలో విజయం సాధించి బహుమతులు అందుకున్నారు

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న సినీ నటి మీనాక్షి చౌదరి




శ్రీకాళహస్తి, మార్చి 7, మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని శనివారం ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు..ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం నటి మీనాక్షి చౌదరికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన వారికి సాదరంగా స్వాగతం పలికి అంతరాలయ దర్శనం కల్పించి వేద పండితులతో వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఏపీఆర్వో రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

శాంతిపురం మండలం మార్చి 7 మనం న్యూస్ మండల పరిధిలోని తులసినాయనపల్లి గ్రామం వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించారు.శనివారం విడుదలైన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫలితాల్లో 13 మంది విద్యార్థులు విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.డి.కె.వి లత తెలిపారు.ఈ సందర్భంగా పిఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను స్కూల్ కమిటీ చైర్మన్, కమిటీ మెంబర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైన విద్యార్థులు గీతిక,నిహారిక,అనూష,మాధుర్య,నిఖిల శ్రీ,నికిత, హర్షిత,చక్రధర్,మమత,దేవాన్ష్,శశి కుమార్,చరణ్,రిషిక లను ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

▪ రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్



శాంతిపురం మండలం మార్చి 7 మనం న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల 22వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువుకు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ చూపెట్టాలన్నారు. విద్యార్థులు పాఠ్య పుస్తకంలోని అంశాలనే కాకుండా సమాజంలో జరుగుతున్న విషయాలపట్ల కూడా అవగాహన పెంచుకోవాలన్నారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆశా శంకరప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని అన్ని తరగతుల కుటుంబాలకు చెందిన పిల్లలకు తక్కువ ఖర్చుతో తమ పాఠశాలలో విద్య బోధించడం జరుగుతుందన్నారు. 2025 పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల మండల టాపరుగా నిలవడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రస్తుతం ఆధునిక పద్ధతులతో తరగతి గదుల్లో విద్యాబోధన చేపడుతున్నామన్నారు. తమ పాఠశాల సిబ్బంది చిన్నారులకు అర్థమయ్యే విధంగా సులభ పద్ధతుల్లో విద్యాబోధన చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాబోవు రోజుల్లో మరింత అదునూతన పద్ధతుల్లో విద్యా బోధనకు శ్రీకారం చుట్టి మరింత అభివృద్ధి దిశగా తమ పాఠశాల పయనిస్తుందని ఎందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం ఎంతో ఉందన్నారు.అనంతరం పాఠశాల క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల జూనియర్ కరస్పాండెంట్ గ్రీష్మ, హెచ్ఎం సుబ్రహ్మణ్యం, అమ్ము మాలతి, ఆనంద్, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.